జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | సోమవారం 14 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.
- అమరావతితోపాటు వివిధ జిల్లాలు, తీర ప్రాంత అభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు
- ఆ క్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులతోపాటు ఉన్నతాధికారుల బృందం జులై 26 నుంచి 30 వరకూ సింగపూర్‌లో పర్యటించనుంది.
- సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో ఈ బృందం సమావేశం కానుంది.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఏపీ రాజధాని అమరావతితోపాటు వివిధ జిల్లాలు, తీర ప్రాంత అభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులతోపాటు ఉన్నతాధికారుల బృందం జులై 26 నుంచి 30 వరకూ సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ బృందంలో మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్‌తోపాటు ఉన్నతాధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్, కార్తీకేయ మిశ్రా, కన్నబాబు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి సాయికాంత్ వర్మ ఉన్నారు. సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో ఈ బృందం సమావేశం కానుంది. - మిగతా3లో



## అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ

- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ
- రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే
- ఇటీవల జరిగిన మంత్రిమండలి భేటీలో పునరుద్ధరణకు ఆమోదం

**అమరావతి**

రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు పింఛన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మంత్రిమండలి - మిగతా3లో



## అధిక ఉప్పు.. ఆరోగ్యానికి నిప్పు

- మోతాదుకు మించి వినియోగం
- ప్రతికూల ఫలితాలు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయి
- హైపర్‌టెన్షన్, స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారిలో మరింత ముప్పు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అధ్యయనం




## ఆర్పీఎఫ్ తొలి మహిళా సారథిగా సోనాలి మిశ్రా

- జూలై 31న పదవీ విరమణ చేయనున్న మనోజ్ యాదవ్ స్థానంలో ఆమె ఈ పదవిని చేపడుతున్నారు
- సోనాలి మిశ్రాను ఈ పదవిలో నియమించేందుకు క్యాబినెట్ నియామకాల కమిటీ అధికారికంగా ఆమోదం
- సిబ్బంది మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం 2026, అక్టోబర్ 31 వరకూ అంటే పదవీ విరమణ చేసే వరకు సోనాలి మిశ్రా ఈ పదవిలో కొనసాగనున్నారు.



## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

- సీఎం నీతీశ్ కుమార్
- మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు
- నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన
- 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం
- గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయింది

## ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ.. టీడీపీ నేతలకు పోలీసుల వత్తాసు



- 'రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది
- శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రభుత్వం పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు
- ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. ఏపీలో ప్రజాస్వామ్యం లేదు.
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నాగమల్లేశ్వరరావుపై హత్యాయత్నం చేశారు.

**గుంటూరు**

ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోందన్నారు. టీడీపీ నేతలు దాడులు చేస్తే పోలీసులే ప్రొటెక్ట్ ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రభుత్వం పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు. ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. - మిగతా3లో



## జగన్, పేర్నినానికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

- మంత్రి కొల్లు రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్
- బీసీ మహిళను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో కుట్రకు పేర్నినాని పాల్పడుతున్నారని మండిపడ్డారు
- రాక్షస మూకలకు రాక్షస ఆలోచనలే వస్తాయని జగన్, పేర్నినాని మరోసారి నిరూపించారు
- మాజీ మంత్రి వివేకా హత్యలో జగన్‌పై ఆరోపణలు వచ్చాయి
- వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి వేటు అని ఆయన కుమార్తె తేల్చింది



## కేరళ సీఎం నివాసానికి బాంబు బెదిరింపు!

- గుర్తుతెలియని వ్యక్తులు తంపనూరు పోలీస్ స్టేషన్‌కు మెయిల్
- క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతున్నాయని ఆ ఈ-మెయిల్
- తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారు.

## కోట శ్రీనివాసరావుకు చివరి వీడ్కోలు



- మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు
- గత కొంతకాలంగా వయో వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న తుదిశ్వాస విడిచారు.
- సినీ, రాజకీయ ప్రముఖులు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు

# వలంటీర్ల వ్యవస్థపై కేడర్ గుర్రు



- 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి
- అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోతున్న హామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది
- అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు.
- ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు
- అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు

**గుంటూరు**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి. అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోతున్నహామీ జగన్ నుంచి స్పష్టంగా - మిగతా3లో

# అధిక ఉప్పు.. ఆరోగ్యానికి నిప్పు

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో మోతాదుకు మించి ఉప్పు వినియోగం ఉంటోందని, దీని ప్రతికూల ఫలితాలు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయని తాజా అధ్యయనం పేర్కొంది. హైపర్‌టెన్షన్, స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారిలో ముప్పు మరింత పెంచుతోందని ఐసీఎంఆర్‌కు చెందిన 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడమాలజీ' శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఉప్పు వినియోగం తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా అధ్యయనం చేయడంతో పాటు తక్కువ సోడియం ఉన్న ప్రత్యామ్నాయ ఉప్పుపై దృష్టి సారిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. ఓ వ్యక్తి రోజులో 5గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలి. కానీ, భారత్‌లో పట్టణ ప్రాంతాల ప్రజలు రోజుకు 9.2 గ్రాములు తీసుకుంటుండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ వినియోగం 5.6 గ్రాములుగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.



**సోడియానికి బదులు..**

ఉప్పులోని సోడియం క్లోరైడ్‌లో కొంతభాగాన్ని పొటాషియం లేదా మెగ్నీషియం లవణాలతో భర్తీ చేయడం ఆశాజనకంగా కనిపిస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన ఎన్ఐఈ సీనియర్ శాస్త్రవేత్త డా.శరణ్ మురళి పేర్కొన్నారు. సోడియం తక్కువ తీసుకోవడం.. రక్తపోటును తగ్గించడంతో పాటు గుండె పనితీరును మెరుగుపరుస్తుందన్నారు. ముఖ్యం గా హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారికి ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రక్తపోటు దాదాపు 7/4 ఎంఎంహెచ్‌జీ తగ్గుతుందని.. ఈ చిన్న మార్పు చాలా పెద్ద ప్రభావం చూపుతుందన్నారు.

**అధిక ఉప్పు.. ఆరోగ్యానికి నిప్పు**

ఐసీఎంఆర్ సాయంతో తెలంగాణ, పంజాబ్‌లలో మూడేళ్ల వ్యవధితో కూడిన అధ్యయనాన్ని ఎన్ఐఈ ప్రారంభించింది. రక్తపోటు ఉన్న వ్యక్తుల్లో ఉప్పు తగ్గింపు ప్రభావాన్ని అంచనా వేయడం, దీనిపై కౌన్సిలింగ్ ఇవ్వడం వంటి లక్ష్యాలతో దీన్ని చేపట్టినట్లు డా.గణేశ్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం అధ్యయనం తొలి ఏడాదిలో ఉందని, క్షేత్రస్థాయి సన్నద్ధత, అంచనాలపై పనిచేస్తున్నామని చెప్పారు. దీనిపై గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలతో కలసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

**లభ్యత తక్కువే..**

మార్కెట్‌లో తక్కువ సోడియం ఉప్పు లభ్యత? ధర ఎలా ఉందనే దానిపై చెన్నైలో 300 రిటైల్ దుకాణాల్లో ఎన్ఐఈ సర్వే చేపట్టింది. 28శాతం రిటైల్ దుకాణాల్లో, 52 శాతం సూపర్ మార్కెట్లలో లభ్యమవుతుండగా.. కేవలం 4శాతం చిన్న కిరాణా దుకాణాల్లోనే ఇది అందుబాటులో ఉన్నట్లు తేలింది. అంతేకాదు, సాధారణ ఉప్పు ధర 100గ్రాములకు రూ.2.7 ఉండగా.. ఎల్ఎస్ఎస్ ధర రూ.5.6గా ఉందని వెల్లడైంది. తక్కువ సోడియం కలిగిన ప్రత్యామ్నాయాలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు

# కాంగ్రెస్ కీలక సమావేశానికి సోనియా పిలుపు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజిక్ గ్రూప్ సమావేశం ఈనెల 15న జరుగనుంది. దీనికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అధ్యక్షత వహించనున్నారు. సోనియాగాంధీ తన నివాసమైన 10, జన్‌పథ్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు పాల్గోనున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈసారి అధికార, విపక్షా పార్టీల మధ్య వాడివేడిగా జరిగే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్



చేపట్టడంపై తీవ్ర ఆందోళన చేస్తున్న విపక్షాలు ఈ అంశాన్ని ఉభయసభల్లోనూ ప్రస్తావించే అవకాశాలున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తరువాత జరుగుతున్న తొలి సమావేశాలు కావడంతో ఈ అంశాలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని కాంగ్రెస్ భావిస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 21న ప్రారంభమై ఆగస్టు 21తో ముగియనున్నాయి. తొలుత ఆగస్టు 12తో సమావేశాలు ముగుస్తాయని ప్రకటించినప్పటికీ ఆ తర్వాత మరో వారం రోజులు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయించింది. దీంతో లెజిస్లేటివ్ ఎజెండా ఎక్కువగానే ఉండచ్చని తెలుస్తోంది. ఆటమిక్ ఎనర్జీ రంగంలో ప్రైవేటురంగానికి మార్గం సుగమం చేసే కీలక చట్టాన్ని ఈ సమావేశాల్లో తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది.

# పాస్‌పోర్ట్, వీసా లేకుండానే విమానంలో సౌదీకి..
# ఎయిర్‌లైన్ కంపెనీకి ప్రయాణికుడి లీగల్ నోటీసులు!

పాక్‌లోని లాహోర్‌కు చెందిన షాజాహాన్ అనే యువకుడు కరాచీ వెళ్లేందుకు విమానంలో బయలుదేరాడు. పొరపాటున సౌదీ అరేబియాలోని జెడ్డాకు చేరుకున్నారు. ఎయిర్‌లైన్స్ కంపెనీ నిర్లక్ష్యం కారణంగానే తాను జెడ్డా నగరానికి చేరుకోవాల్సి వచ్చిందని ఆరోపించాడు. టికెట్ చెక్ చేసిన సమయంలో ఎయిర్ హోస్టెస్ తనను మరో విమానం ఎక్కే సమయంలో ఇంటర్నేషనల్ ఫ్లైట్ ఎక్కకుండా అడ్డుకోలేదని ఆరోపించాడు. డొమెస్టిక్ టెర్మినల్ వద్ద రెండు విమానాలు నిలిచి ఉన్నాయని.. తాను ఓ విమానానికి బదులుగా మరో విమానం ఎక్కినట్లు పేర్కొన్నారు. దాదాపు రెండుగంటల తర్వాత విమానం కరాచీకి చేరుకోకపోవడంతో సదరు ప్రయాణికుడు తన తప్పును తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది తనను నిందించారని సదరు వ్యక్తి పేర్కొన్నాడు. తనకు పాస్‌పోర్ట్ లేదని, వీసా లేకుండానే తాను సౌదీకి చేరానని చెప్పుకొచ్చాడు. ఎయిర్‌లైన్స్ నిర్లక్ష్యం కారణంగా సౌదీలో తాను అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నాడు. ఆ దేశంలో ఎఫ్ఐఏ అధికారులు తనను విచారించారని.. తాను తిరిగి కరాచీకి చేరుకునేందుకు మూడురోజుల సమయం పట్టిందని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో షాజాహాన్ ఎయిర్‌లైన్స్‌కు లీగల్ నోటీసు పంపాడు. ఎయిర్‌లైన్ తప్పు కారణంగా తనకు మానసికంగా, ఆర్థికంగా నష్టం జరిగిందని తెలిపాడు. అదనపు ప్రయాణఖర్చులు, అసౌకర్యానికి పరిహారం చెల్లించాలని



డిమాండ్ చేశాడు. లాహోర్ విమానాశ్రయం, పాకిస్తాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ దర్యాప్తు ప్రారంభించారు. చెకింగ్, బోర్డింగ్ ప్రక్రియలో ఎయిర్‌లైన్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ సంఘటన ఒక వ్యక్తి ఇబ్బందులు పడడమే కాకుండా పాక్‌లో విమాన ప్రయాణ భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. పాస్‌పోర్ట్, వీసా లేకుండా విదేశాలకు ఓ ప్రయాణికుడు చేరుకోవడం ప్రత్యక్షంగా నిబంధనలు ఉల్లంఘించడమే. అయితే, ఇప్పటి వరకు ఎయిర్‌లైన్స్ స్పందించలేదు.

# భారత్‌తో బంధంలో ఓ సమస్య..దలైలామా వారసుడి ఎంపిక

**ఢిల్లీ:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయం చైనా భారత్ సంబంధాలలో ఓ సమస్యగా మారిందని భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని కొందరు వ్యక్తులు దలైలామా వారసత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. భారత విదేశాంగ నిపుణులు టిబెట్‌కు సంబంధించిన సమస్యల సున్నితత్వాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. దలైలామా పునర్జన్మ, వారసత్వం పూర్తిగా చైనా అంతర్గత వ్యవహారమని..ఇందులో భారత్ కల్పించుకోవడం వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. 2020లో గల్వాన్ ఘటనతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ చైనాలో తొలిసారి పర్యటించనున్నట్లు ఇటీవల ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యితో జైశంకర్ బీజింగ్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముందని తెలిపాయి. ఈ నేపథ్యంలో చైనా రాయబార కార్యాలయం నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడడం గమనార్హం. దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో టిబెట్ బౌద్ధగురువు దలైలామాకు వివాదం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవల మాట్లాడుతూ..చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని పేర్కొన్నారు.అది భారత్‌లో కూడా కావచ్చని



వ్యాఖ్యానించారు. తన వారసత్వంపై నిర్ణయం తీసుకునే హక్కు చైనాకు లేదని స్పష్టం చేశారు. అనంతరం దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల దలైలామా పుట్టిన రోజు వేడుకలకు హాజరైన భారత కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ..15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టం చేశారు

## ఆర్పీఎఫ్ తొలి మహిళా సారధిగా సోనాలి మిశ్రా




**న్యూఢిల్లీ:** మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారు. భారత సైన్యంలోనూ ప్రవేశించి, తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు సీనియర్ ఐపీఎస్ అధికారిణి సోనాలి మిశ్రా.. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్‌గా నియమితు లయ్యారు. జూలై 31న పదవీ విరమణ చేయనున్న మనోజ్ యాదవ్ స్థానంలో ఆమె ఈ పదవిని చేపడుతున్నారు. సోనాలి మిశ్రాను ఈ పదవిలో నియమించేందుకు క్యాబినెట్ నియామకాల కమిటీ అధికారికంగా ఆమోదం తెలిపింది. సిబ్బంది మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం 2026, అక్టోబర్ 31 వరకూ అంటే పదవీ విరమణ చేసే వరకు సోనాలి మిశ్రా ఈ పదవిలో కొనసాగనున్నారు. రైల్వే ఆస్తులను కాపాడటం, ప్రయాణికుల భద్రత తదితర విధులతో పాటు, వాటి బాధ్యతలను అధికారులకు అప్పగించే విషయంలో ఆర్పీఎఫ్‌కు సోనాలీ మిశ్రా తొలి మహిళా అధికారిగా విధులు నిర్వహించనున్నారు. సోనాలి మిశ్రా మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 1993 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారిణి. ఆమె ప్రస్తుతం మధ్యప్రదేశ్ పోలీసు విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ (సెలక్షన్)గా పనిచేస్తున్నారు. కాగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)1957లో పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటయ్యింది. దీనికి 1985, సెప్టెంబర్ 20న యూనియన్ సాయుధ దళం హోదా ఇచ్చారు. 2021 జూలైలో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఏర్పాటుకు నాయకత్వం వహించిన మొదటి మహిళా కమాండర్‌గా సోనాలి మిశ్రా పేరొందారు.

## కేరళ సీఎం నివాసానికి బాంబు బెదిరింపు!



కేరళ సీఎం పినరయి విజయన్ అధికారిక నివాసానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. గుర్తుతెలియని వ్యక్తులు తంపనూరు పోలీస్ స్టేషన్‌కు మెయిల్ పంపారు. క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతున్నాయని ఆ ఈ-మెయిల్‌లో పేర్కొన్నారు. దాంతో సీఎం నివాసంలోని సెక్యూరిటీ సిబ్బంది పోలీసులు అప్రమత్తమయ్యారు. విస్తృతంగా తనిఖీలు చేసి అది ఫేక్ ఈ-మెయిల్‌గా తేల్చారు. బాంబు బెదిరింపు మెయిల్ రాగానే అధికారులు ముఖ్యమంత్రి నివాసాన్ని డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కానీ ఎలాంటి బాంబు జాడ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల వచ్చిన బెదిరింపు మెయిల్‌కు, తాజాగా వచ్చిన బెదిరింపు మెయిల్‌కు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు



**పట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు. " ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.

## ఇద్దరు పనికిరాని బీజేపీ డిప్యూటీ సీఎంలు ఏం చేస్తున్నారు..? : తేజస్వి యాదవ్

ప్రముఖ వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనను మరువకముందే బీహార్ రాజధాని పట్నాలో మరో వ్యక్తి హత్యకు గురికావడంపై.. ప్రతిపక్ష నాయకుడు, ఆర్జేడీ కీలక నేత తేజస్వి యాదవ్ స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా..? అని ప్రశ్నించారు. వరుస హత్యలు జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. 'వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనను మరువకముందే పట్నాలో ఇప్పుడు బీజేపీ నేత హత్యకు గురయ్యారు. దీనిపై ఏం చెప్తారు.. ఎవరికి చెప్తారు..? అసలు రాష్ట్రంలోని ఎన్డీఏ సర్కారులో ఏ ఒక్కరైనా నిజం తెలుసుకోవడానికి, తప్పులు ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారా..?' అని తేజస్వి ప్రశ్నించారు. సీఎం ఆరోగ్యం గురించి అందరికీ తెలుసని, కానీ ఇద్దరు పనికిరాని బీజేపీ డిప్యూటీ సీఎంలు ఏం చేస్తున్నారని మండిపడ్డారు.



# ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ.. టీడీపీ నేతలకు పోలీసుల వత్తాసు

-మొదటిపేజీ తరువాయి

ఏపీలో ప్రజాస్వామ్యం లేదు. టీడీపీ నేతలు దాడులు చేస్తే పోలీసులే ప్రొటెక్ట్ ఇస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నాగమల్లేశ్వరరావుపై హత్యాయత్నం చేశారు. నాగమల్లేశ్వరరావు ప్రాణాలతో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. సర్పంచ్ నాగమల్లేశ్వరావు కోలుకుంటారని ఆశిస్తున్నాను. మృత్యుంజయుడిగా బయటకు వస్తాడని భావిస్తున్నాను. నాగమల్లేశ్వరరావు పైన జరిగిన దాడి రాజకీయపరమైన హత్యాయత్నం. దాడికి సంబంధించిన సీసీ కెమెరా విజువల్స్ భయానకంగా ఉన్నాయి. అంబటి మురళి పైనే కేసు నమోదు చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. దాడికి రెచ్చగొట్టేలా మాట్లాడిన ధూళిపాళ్లపై కేసు పెట్టలేదు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. వైఎస్సార్‌సీపీ నేతల పైనే దాడులు చేయమని నేరుగా చెబుతున్నారు. నాగమల్లేశ్వరావుపై దాడి చేసిన నిందితులకు సన్మానం చేసినా చేస్తారు. పెదకూరపాడు మాజీ ఎంపీపీని ఏడాది క్రితం దారుణంగా కొట్టారు. నెల్లూరులో ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదు. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేస్తే చర్యలేవి?. గుడివాడలో జడ్పీ చైర్‌పర్సన్‌పైన దాడి జరుగుతుంటే పోలీసులు అక్కడే ఉన్నాడు అడ్డుకోలేదు. ప్రజాస్వామ్యయుతమైన హక్కులను



వైఎస్సార్‌సీపీ నేతల్ని వినియోగించుకోనివ్వడం లేదు. రాష్ట్రం పోలీస్ రాజ్యంగా మారిపోయింది. వైఎస్ జగన్ ఇప్పటివరకూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదు. జగన్ పర్యటనకు వచ్చినప్పుడల్లా వందల్లో కేసులు నమోదు చేస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తే మామిడి యార్డు మూసివేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలో నడుస్తున్న పోలీసు రాజ్యం ఇది. ఎన్నికల్లో తీర్పు ఇవ్వాల్సింది ప్రజలే. అందుకే ప్రజలకు చెబుతున్నాం. వైఎస్సార్‌సీపీని చంద్రబాబు దుర్మార్గంగా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. మా పార్టీ నాయకుల్ని, కార్యకర్తలని మానసికంగా వేధిస్తున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తే జగన్ ఎందుకు బయటకొస్తారు. మిర్చి రైతుల కంట కన్నీరు కారుతుంది. ప్రైవేటు కేసు వేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ప్రాణాలతో పోరాడుతున్నాడు నాగ మల్లేశ్వరరావు ని పరామర్శించిన సజ్జల**

రైతులు పైన రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని ఎస్పీ అంటున్నాడు. ఆయన పోలీసా లేక రాజకీయనాయకుడా?. ఈ రాష్ట్రంలో ఎమర్జెన్సీ ఏమైనా విధించారా అంటే అది లేదు. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన కొద్దీ మేము రాటు తేలేలా చంద్రబాబు చేస్తున్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలను పట్టించుకోలేదు. అందుకే ఆయనొస్తే పది మంది బయటకు రావటం లేదు. వ్యవస్థల్ని మేనేజ్ చేయడం చంద్రబాబుకు అలవాటు. ప్రజల గురించి ఆలోచించడం జగన్‌కు అలవాటు. అందుకే జగన్ పర్యటనలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. టీడీపీ నేతలు బరితెగించి దాడులకు పాల్పడుతున్నారు. ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదు. దాడులపై వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేస్తే ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రంలో ఏ వర్గం సంతృప్తిగా లేదు. మామిడి, పొగాకు, మిర్చి రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు' అని చెప్పుకొచ్చారు.

# సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పనతోపాటు భవిష్యత్ సాంకేతికతను అంది పుచ్చుకోవడం తదితర అంశాలపై చంద్రబాబు సారథ్యంలోని ఈ బృందం.. సింగపూర్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో చర్చించనుంది. ఈ పర్యటన వివరాలను తెలుపుతూ.. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయింది. దీంతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. అదే సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో రాష్ట్ర రాజధానిగా గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, వెలగపూడి తదితర 29 గ్రామాలను రాజధాని ప్రాంతంగా ఎంపిక చేసింది. ఈ ప్రాంతానికి రాజధాని అమరావతిగా పేరు పెట్టారు. ఈ రాజధాని నిర్మాణం కోసం అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు.. నాటి సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలు సైతం చేసుకున్నారు. అనంతరం 2019లో



జరిగిన ఎన్నికల్లో వైసీపీని ప్రజలు గెలిపించారు. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే అంతకుముందు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్.. రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించారు. అది కూడా అసెంబ్లీ సాక్షిగా. కానీ సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట, మడం రెండూ తిప్పేశారు. దీంతో ఏపీకి మూడు రాజధానులంటూ అదే అసెంబ్లీ సాక్షిగా కీలక ప్రకటన చేశారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేశారు. జగన్ ప్రకటనతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేపట్టారు. దాదాపు కొన్ని నెలల పాటు వారు ఈ విధంగా చేశారు. వీరిపై నాటి జగన్ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించింది. ఇంతలో 2024లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో కూటమికి ఏపీ ఓటర్ పట్టం కట్టారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రాజధాని అమరావతి పనులు పున:ప్రారంభమయ్యాయి. అలాంటి వేళ.. సీఎం చంద్రబాబు నాయుడు తన కేబినెట్ సహచరులతోపాటు ఉన్నతాధికార ప్రతినిధి బృందంతో సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన ముగించుకుని జులై 30న తిరిగి అమరావతికి రానున్నారు

# బాండ్లు.. బాబు, పవన్ మోసం ప్రజలకు తెలియాలి

చిత్తూరు: ఏపీలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది అని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతీ గ్రామానికి తీసుకుని వెళ్ళాలి అని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పుంగనూరు నియోజకవర్గంలోని పుంగనూరు మున్సిపాలిటీ, పుంగనూరు, చౌడేపల్లె, సోమల మండలాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత, వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ..'చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ మాత్రమే కాకుండా 143 హామీలు ఇచ్చారు. ప్రతీ ఇంటికి ఇంత ఇస్తాం.. అంత ఇస్తాం అని టీడీపీ ప్రచారం చేసింది. వాటితో పాటుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్



సంతకాలు పెట్టి బాండ్లు ఇచ్చారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతీ గ్రామానికి తీసుకుని వెళ్ళాలి. ప్రతీ ఇంటికి వీరి మోసాలు తెలియాలి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు. వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారు. కరోనా సమయంలో కూడా ఎక్కడా వైఎస్ జగన్ వెనకడుగు వేయలేదు. కానీ, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు చెడ్డ పేరు తెచ్చుకుంది. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది. గతంలో రామారావును వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు మద్యపాన నిషేధాన్ని ఎత్తేశారు. కరెంట్ ఛార్జీలు పెంచమని రామారావు హామీ ఇస్తే.. ఆ మాటను కూడా తుంగలో తొక్కి ఐదుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. 2014లో కూడా అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ ఇచ్చిన హామీలు పక్కన పెడుతున్నారు. తల్లికి వందనానికి 13వేల కోట్లు అవసరమైతే కేవలం ఎనిమిది వేల కోట్లు మాత్రమే నిధులు కేటాయించారు. ఇక ఉచిత బస్సు అని చెప్పి అది స్థానికంగా మాత్రమే అని మెలికలు పెట్టారు.. అది కూడా ఇంకా అమలు కాలేదు. ఇవన్నీ కూడా మీరు ప్రజలకు గ్రామ గ్రామానా వివరించాలి' అని పిలుపునిచ్చారు.

# రైళ్లు రాకుండా అడ్డుపడుతున్న ట్రావెల్స్... వృధాగా మారిన కోచింగ్ డిపో...

**విజయవాడ :** స్వప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టడం విజయవాడ రాజకీయానికే చెల్లుతుంది. అన్నీ సిద్ధంగా ఉన్నా వందే భారత్ రైలును మంజూరు చేయకుండా స్థానిక రాజకీయం అడ్డు పడుతోంది. ఏడాదిన్నర క్రితమే వందే భారత్ ర్యాక్ మెయింటెయినెన్స్ డిపో సిద్ధమైనా, సాంకేతిక సమస్యలు, రైళ్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.స్వప్రయోజనాల ముందు ప్రజల సమస్యలు, అవసరాలు పట్టవని విజయవాడ రాజకీయం రుజువు చేసింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు తమకు వందే భారత్ రైళ్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుంటే విజయవాడ కేంద్రంగా నడిచే రాజకీయం మాత్రం రైళ్లు రాకుండా అడ్డు పడుతున్నాయి. ఎప్పుడో రావాల్సిన వందే భారత్‌కు ఆటంకాలు సృష్టిస్తున్నాయి.విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్స్ లేవు. పైనుంచి వచ్చే రైళ్లలో విజయవాడ కోటా పెద్దగా ఉండదు. దీంతో టిక్కెట్లు దక్కడం దాదాపు అసాధ్యం. దీంతో విజయవాడ బెంగుళూరు మధ్య ట్రావెల్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రావెల్స్ బస్సులు బెంగుళూరుకు నడుస్తుంటాయి. సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల మధ్యలో విజయవాడ వారధి నుంచి పెద్ద సంఖ్యలో బెంగుళూరుకు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. 12 -13 గంటల ప్రయాణ సమయమైనా ఈ బస్సుల్లో టిక్కెట్లకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది.విజయవాడ నుంచి బెంగుళూరుకు వందే భారత్ రైలు వస్తే ట్రావెల్స్ వ్యాపారానికి గండి పడుతుంది. ప్రస్తుతం ఉన్న 13-14 గంటల ప్రయాణం 9 గంటలకు తగ్గిపోతుంది. ఇప్పటికే రైళ్ల రాకపోకల షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. గత మేలోనే వందే భారత్‌కు పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ జూన్‌లో మొదలు కావాల్సిఉంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.వందే భారత్‌కు రైల్వే బోర్డు అనుమతించగానే ట్రావెల్స్ వ్యాపారులు రాజకీయ నేతల్ని ఆశ్రయించారు. తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఒత్తిడి చేయడంతో వందే భారత్‌కు అనుమతి రాలేదు. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను విజయవాడలో చేశారు.విజయవాడ నుంచి బెంగుళూరు వందే భారత్ జాప్యం కావడంపై రైల్వే వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానిక రాజకీయాలే కారణంగా తెలుస్తోంది. ఈ ఏడాది రైల్వే బడ్జెట్ రూపకల్పన సమయంలో జీఎంతో ఏపీకి చెందిన ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ల వారీగా అందరి నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ క్రమంలో బెంగుళూరుకు డైరెక్ట్ రైళ్ల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావనకు రావడంతో దానిని పక్కన పెట్టాల్సిందిగా ప్రజా ప్రతినిధులు సూచించడంతో రైల్వే అధికారులు విస్తుబోయారు.విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. విజయవాడ మీదుగా ప్రయాణించే ఇతర జోన్ల రైళ్లలో డివిజన్ కోటా సీట్లు ఉండవు. దీంతో విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్లాలనుకునే సగటు ప్రయాణికులకు సీట్లు దక్కే పరిస్థితి లేదు.దశాబ్దాలుగా విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్ వేయకపోవడానికి ట్రావెల్స్ రాజకీయమే కారణమని రైల్వే వర్గాలు స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వ్యాపారాన్ని కాపాడేందుకే ప్రజా ప్రతినిధులు కొత్త రైళ్లను రాకుండా అడ్డుపడుతున్నట్టు తెలుస్తోంది. సుదీర్ఘ ప్రయత్నాలు, రైల్వే అధికారుల చొరవతో కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడిపేందుకు రైల్వే శాఖ అనుమతించినా మళ్లీ రాజకీయం అడ్డుపడింది.

## అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ



-మొదటిపేజీ తరువాయి

భేటీలో పునరుద్ధరణకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలోనే రాజధాని నిర్మాణంలో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పింఛన్లను మంజూరు చేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలు పింఛన్లకు అర్హులుగా గుర్తించారు. మరోవైపు నేలపాడులో ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.524.70 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. 18 టవర్లలో 432 అపార్ట్‌మెంట్ యూనిట్ల నిర్మాణం జరుగుతోంది.

## జగన్, పేర్నినానికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు..

**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పేర్నినానిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ మహిళను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో కుట్రకు పేర్నినాని పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక కారును వదిలేశామని తెలిపారు. కానీ తర్వాత ఆమె కావాలని వెనక్కి వచ్చి పోలీసులపై, తెలుగుదేశం నాయకుల గురించి అభ్యంతరకరంగా మాట్లాడారని స్థానికులే చెబుతున్నారని అన్నారు. జగన్, పేర్నినానిలాంటి నెత్తుటి రాజకీయాలు చేసే వ్యక్తులకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని విమర్శించారు మంత్రి కొల్లు రవీంద్ర. రాక్షస మూకలకు రాక్షస ఆలోచనలే వస్తాయని జగన్, పేర్నినాని మరోసారి నిరూపించారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మాజీ మంత్రి వివేకా హత్యలో జగన్‌పై ఆరోపణలు వచ్చాయని అన్నారు. వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి వేటు అని ఆయన కుమార్తె తేల్చిందని గుర్తుచేశారు. జగన్ ప్రతి విషయంలో రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీ సభ పెట్టుకోవాలనుకున్నావ్. పెట్టుకో..... అంతే గానీ ఆ సభను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో రక్తం పారిస్తానంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని జగన్, పేర్నినానిని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

**పేర్నినాని రెచ్చగొడుతున్నారు: ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్**

బావ కళ్లల్లో ఆనందం చూడాలని ఆ నాడు మొద్దు శ్రీను పరిటాల రవిని చంపితే... ఇప్పుడు జగన్ రెడ్డి కళల్లో ఆనందం చూడాలని పేర్ని నాని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) కృష్ణప్రసాద్ అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాగేనా మాట్లాడేదని ప్రశ్నించారు. పేర్ని నాని పేదల బియ్యం దోచుకున్నారని ఆరోపించారు. చీకటిలో చంపేయండి... నరికేయండి అని వైసీపీ కార్యకర్తలను పేర్ని నాని రెచ్చగొడుతున్నారని ఫైర్ అయ్యారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్. పేర్ని నాని ఎవరిని చంపుతారు.. టీడీపీ కార్యకర్తలనా? అని నిలదీశారు. గత వైసీపీ పాలనలో హింస రాజకీయం చేశారని... ఇప్పుడు అలానే చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ సైకో పాలన చూసి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని... అయినా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదని మండిపడ్డారు. ఏపీలో హింసను ప్రేరేపించేలా పేర్ని నాని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంపై బురద జల్లాలని పేర్ని నాని విశ్వప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారు.. హోం మంత్రి అనిత ఫైర్

**అనకాపల్లి జిల్లా:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. జగన్ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని విమర్శించారు. యస్ రాయవరం మండలం రామయ్యపట్నం గ్రామంలో హోం మంత్రి అనిత పర్యటించారు. రామయ్యపట్నంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రామయ్యపట్నం గ్రామంలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఇప్పుడు ఎన్నికలు లేవని.. ప్రజల యోగక్షేమాలని తెలుసుకోవడానికే తాను రామయ్యపట్నం వచ్చానని చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభమవుతుందని..త్వరలోనే నిరుద్యోగ భృతి అమలు చేస్తామని నొక్కిచెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు హోం మంత్రి అనిత. రామయ్యపట్నం గ్రామంలో తీర్మానాలు ఇవ్వకపోవడంతోనే ఈ గ్రామం అభివృద్ధిలో వెనుకంజలో ఉందని అన్నారు. రామయ్యపట్నం గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని మాటిచ్చారు. పార్టీలకు అతీతంగా రామయ్యపట్నం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో టాయ్ పరిశ్రమ వస్తే, 25 వేల మంది మహిళలకు ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు.జిల్లాకు స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్క్ వస్తే ..పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## వలంటీర్ల వ్యవస్థపై కేడర్ గుర్రు

-మొదటిపేజీ తరువాయి

రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి. ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్థమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. ప్రజలకు కూడా అసలు వైసీపీ నేతలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో స్థానిక నాయకత్వానికి, ప్రజలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. ఈ కారణంగానే గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వాలంటీర్లు వెళ్లలేదు. కార్యకర్తలు వెళ్లలేదు.

# పేద బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీ నారాయణ

**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 13** రాజంపేట భువనగిరిపల్లి ఆర్చి వద్ద గల .కేఫ్ మహల్ .లో జరిగిన సమావేశం లో సభ్యులు మాట్లాడుతూ 1978 సంవత్సరం నుండి తమ క్లబ్ ఆర్తులకు .అన్నార్తులకు..పేద బడుగు బలహీన వర్గాలకు ఇతోధిక సహాయ కార్య క్రమాలు చేస్తున్న దని భవిష్యత్తులో కూడా అదేవిధంగా చేస్తామని ప్రతిన పూనారు..గతం లో తమ క్లబ్ ద్వారా రాజంపేట. చిట్వేల్ నందలూరు ఒంటిమిట్ట మండలం లలో ఎన్నో ఉచిత నేత్ర చికిత్సా శిబిరాలు. .బహుళవ్యాధుల చికిత్స శిబిరాలు..విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు..తదుపరి కొత్తగా లయన్స్ క్లబ్ లో చేరిన శ్రీ అతిగారి కృష్ణ .శ్రీ %శ్రీ%. వెంకట సుబ్బయ్య.శ్రీ సంబావు వినయ్ కుమార్ లకు చార్టర్ మెంబెర్స్ అయిన డాక్టర్ సుధాకర్..డాక్టర్ పారా సుబ్బా నాయుడు లయన్స్ పిన్ బహుకరించి అభినందించారు.. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు తో పాటు కోశాధికారి %ఎం%. నరసింహ. డాక్టర్ బాలరాజు..డాక్టర్ నవీన్..గీతాంజలి రమణ..జోన్ చైర్మన్ పెనిగలపాటి చంద్ర వెంకట సుబ్బయ్య..శ్రీ రమణయ్య శెట్టి..శ్రీ సయ్యద్ నాసరుద్దీన్..శ్రీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. రేపటి రోజుఅనగా 14 వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు మహామేధావి,జ్ఞన సంపన్నులు అయిన కీర్తి శేషులు శ్రీ ఇంజనీర్ రహ్మాన్ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాత బస్టాండ్ నందు చికెన్ బిరియాని అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..తదుపరి.శ్రీ నరసింహ ఆహూతులకు అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.



# విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది

విద్యుత్ శాఖపై రూ. 1.30 లక్షల కోట్ల భారాన్ని మోపింది
భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు
గత ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్ ను కూడా ఉత్పత్తి చేయలేదు
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**బద్వేల్ జూలై 13 (ప్రజా జ్యోతి న్యూస్)** భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖ పై వైసీపీ ప్రభుత్వం రూ. 1.30 లక్షల కోట్లకు పైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్ ఎనర్జీకి 7 వేల మెగావాట్లను ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే గత ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీకి అనువైన ప్రదేశమని తెలిపారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ మేరకు స్పష్టం చేశారు. సీమలో పెట్టుబడులు రావడం కారణంగా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత రితేష్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి

సెకి ఒప్పందాలు రద్దు చేయాలి: సిపిఎం

**గుంతకల్లు జులై 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం స్థానిక ట్రావెల్స్ బంగ్లా సర్కిల్ దగ్గర క్యూ ఆర్ కోడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నికి ప్రజల వ్యతిరేకత తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలపై అధిక విద్యుత్ బారాలు మోపే విధంగా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.క్యూ ఆర్ కోడ్ ద్వారా ముఖ్య మంత్రికి, ప్రభుత్వం దృష్టికి ఈ ప్రజా సమస్యలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదులు చేసేలా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రజలకు పంపిణీచేసి ప్రజలు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పిస్తూ. సెకి ఒప్పందాలను రద్దు చేయాలన్నారు .ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు భారాలపై ప్రభుత్వానికి అర్జీ పెట్టాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగింపు వేగంగా రాష్ట్రంలో అనులు చేస్తున్నార ని తెలిపారు.ఈ స్మార్ట్ మీటర్లను అపార్ట్మెంట్ లకు బిగించడానికి సిద్ధం చేస్తున్నార ని రాబోవు కాలంలో ఇంటింటి వినియోగదారులకి,రైతులకు మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తారని తెలిపారు. దీని వల్ల ప్రజలపై విద్యుత్ భారం పెరుగుతుందన్నారు. సెకిఒప్పందాలను రద్దు చేయాలని స్మార్ట్ మోటార్లను బిగింపు ఆపాలని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ.. సెల్ ఫోన్ లో క్యు ఆర్ కోడ్ ను క్లిక్ చేసి ప్రభుత్వా నికి మీ వ్యతిరేకతను తెలియ జేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు జగ్గిల్లి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు షాష,రాము నాయక్, జాకీర్, సూరి ,భాష, ఈరన్న, సి.నాగరాజు ,రవి, వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# దుర్గాపురం లో సుపరిపాలన తొలి అడుగు

ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయడమే తెదేపా లక్ష్యం
రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు

**నందలూరు ప్రజా జ్యోతి జూలై 14** నేడు ఆదివారం నందలూరు మండలం దుర్గాపురం నందు ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే అభివృద్ధి మా బాధ్యతగా భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన కోసం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంకా భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర సీఎం చేపట్టబోయే ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగినది. అంతేకాకుండా 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో అమరావతి మొదటి స్థానంలో నిలబడే దానికి ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, 93 బూతు కన్వీనర్ మనీ ,నందలూరు గ్రామ అధ్యక్షులు కట్ట సుబ్రహ్మణ్యం ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ ,నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, నాయకులు రమేష్, గంగాధర్, గంగనపల్లి శీను, బుర్ర సుబ్బరాయుడు, శివ ,దినేష్, మణికంఠ ,నరసింహులు ,రెడ్డి శేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేట లో కార్యకర్తలతో కలిసి ఆత్మీయ స్వాగతం

పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన గారి కి ఘన స్వాగతం పలికిన శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు



**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 13** టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ టిడి జనార్దన్ గారికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఘన స్వాగతం పలికారు.రాజంపేట సమీపంలోని హరిత హోటల్ సమీపంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనార్దన్ గారు తో చమర్తి ఆత్మీయ పలకరింపు తర్వాత కార్యకర్తలతో కలిసి ఒంటిమిట్ట కోదండ రామాలయం కు బయలుదేరారు. ఈ కార్యక్రమం లో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రాజు, కొండూరు శరత్ కుమార్ రాజు,సుబ్రమణ్యం నాయుడు,కొండా శ్రీనివాసులు,సతీష్ కుమార్ రాజు,పోలి శివ కుమార్,పరుశురాం నాయుడు,శంకర్ రాజు,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసు పురం గ్రామాన్ని సందర్శించిన దోన్నుదొర.

వృద్ధ మహిళను కలిసి పింఛన్ పైఅరా.



**అనంతగిరి మండలం జులై 13. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండలం. ఎగువశోభ గ్రామపంచాయతీ పరిధి బీసుపురంగ్రామాన్ని ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి.విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ దోన్ను దొర సందర్శించారు.కూటమి ప్రభుత్వం అమలుపరిచిన పథకాలపై ఆరా తీశారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా వినియోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు ముఖ్యంగా వృద్ధ మహిళలకు వృద్ధాప్య పింఛన్లు సమయానికి అందుతున్నాయా లేదా అని వృద్ధ మహిళలను కలిసి అడగగానెలనెలా అందుతున్నాయని మహిళ సమాధానం చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇన్చార్జి వెంట పార్టీ అధ్యక్షులు సుబ్బారావు. మండల క్లస్టర్ ఇంచార్జి పాంగి సందీప్. మండల కోఆర్డినేటర్ జన్ని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష




**బద్వేల్ జూలై 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కడప జిల్లాలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనుల్లో పురోగతిపై అధికారులతో చర్చించారు. అలాగే జిల్లాలో సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లో-ఓల్టేజీ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు. గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## సోమవారం స్పందన కార్యక్రమం



**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 13** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 14న సోమవారం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. సమస్యలు పరిష్కారం కానివారు రావాలని తెలిపారు.

## శాసనమండలి ఉపాధ్యక్షులును కలిసిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు గారు



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 13** ఉమ్మడి కడప జిల్లా రాయచోటిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీమతి మయాన జకియా ఖానమ్ గారిని వారి ఆహ్వానం మేరకు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన.జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా బిజెపి సీనియర్ నాయకులు ఎమ్.శ్రీనివాస రెడ్డి, షబ్బీర్ అహ్మద్, రాయచోటి మల్లారెడ్డి, నిర్మల్ కుమార్, పత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# “సుపరిపాలనలో తొలిఅడుగు”అనే కార్యక్రమం సమస్యల పరిష్కారానికే..





## క్లస్టర్ 6 ఇంచార్జి మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ..

**సారవకోట జూలై 13, ప్రజా జ్యోతి న్యూస్** భద్రి, గోపినాధపురం,కిన్నెరవాడ, కొత్తూరు తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ 6 ఇంచార్జి మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. మండలం'లో భద్రి, గోపినాధపురం, లక్ష్మీపురం, అలుదు, కొత్తూరు, కిన్నెరవాడ గ్రామాల్లో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరించారు. గోపినాధపురం గ్రామం రహదారి ప్రధాన సమస్యను గ్రామస్తులు చెప్పారని ఆ సమస్యని శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి దృష్టికీ తీసుకొని వెళ్లి పరిష్కరించుటకు తనవంతు ప్రయత్నం చేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ బలగ భాస్కర్, ఇప్పిలి అశోక్ కుమార్, పొదిలాపు కృష్ణారావు,వరుదు గోవిందరావు, తలసముద్రం నాగేశ్వరావు, బాడాన భాస్కర్,సోల ధర్మారావు,మట్ట గోవిందరావు, చల్ల జనార్ధన్, తర్ర లచ్చుమ్ తదితరులు పాల్గొన్నారు.

# వేడంగి గోగులమ్మ అమ్మవారికి ఆషాడం సారె.





**పాలకొల్లు. ప్రజా జ్యోతి. రిపోర్టర్ (కొట్టి రామం) జూలై 13.** పాలకొల్లు నియోజకవర్గం లోని వేడంగి గ్రామంలో వేంచేసి యున్న గోగులమ్మ అమ్మవారికి గ్రామ మహిళలు,భక్తులు ఆదివారం ఆషాడం సారె సమర్పించారు. ఆలయ కమిటీ తరపున అమ్మవారికి ఆషాడం సారెగా సల్విడి పానకాలను కావిళ్లతో ఆలయ కమిటీ సభ్యులు శివాలయం సెంటరుకు వచ్చారు. గ్రామంలోని భక్తులు, మహిళలు తాము అమ్మవారికి సారెగా ఇచ్చే స్వీట్స్, అరటి పండ్లు, గాజులు, చీరలు పసుపు కుంకుమలతో శివాలయం సెంటర్ కు చేరుకున్నారు. అక్కడ నుండి అందరూ కలిసి భజంత్రీలతో గ బయలుదేరి పోతురాజు గుడి వద్ద కు వెళ్లి పోతురాజుకు నైవేద్యములు పెట్టారు. అనంతరం గ్రామ శివారులో గల అమ్మవారి ప్రధాన ఆలయమునకు ఊరేగింపుగా వెళ్లారు.అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపారు. కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శి కోట రామారావు పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు ఆలయ కమిటీ సభ్యులు బొలిశెట్టి రాజా దుప్పనపూడి సత్యనారాయణ దుప్పనపూడి లక్ష్మణరావు, నాగేశ్వరరావు కొట్టి రామం బోణం శ్రీను రేకపల్లి శ్రీను తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ (అండర్ 13) ఫుట్బాల్ టోర్నమెంట్లో మూడవ స్థానం సాధించిన “తిరుపతి జిల్లా”



**జూలై 13,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబ్ జూనియర్ బాయ్స్ (13 సంవత్సరాల వయసులోపు) క్యాటగిరి నందు రాష్ట్ర వ్యాప్తంగా రాజమండ్రి నందు జోనల్ విజేతలుగా నిలిచిన జిల్లాల కూ జరిగిన పోటీలలో తిరుపతి జిల్లా మూడవ స్థానం సాధించింది. ఎంపిక ప్రక్రియ.... ఈ పోటీలలో పాల్గొనేందుకు గత కొన్ని నెలలుగా శిక్షణ తీసుకుంటున్న వారు, అదేవిధంగా శాప్ నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారందరికీ, అదేవిధంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఫుట్బాల్లో ప్రవేశమున్న విద్యార్థులందరికీ జూలై మూడున తిరుపతి ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ నందు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి జిల్లా టీంను ఎంపిక చేశారు. వీరందరూ జిల్లాలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు చెందిన విద్యార్థులు. మొదట జోనల్ విజేతగా... ఈ పోటీలో భాగంగా మొదటగా ఈనెల జూలై 10న నెల్లూరులో జోనల్ పోటీలను చిత్తూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల మధ్య పోటీ లు నిర్వహించగా జోనల్ విజేతగా తిరుపతి జిల్లా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. రాజమండ్రిలో రాష్ట్రస్థాయి పోటీలలో.. జూలై 12 - 13 తారీకు లో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సి-గ్రూప్ నందు ఆయా జోనల్ విజేతలుగా నిలిచిన విశాఖపట్నం, కాకినాడ జిల్లాలను ఓడించి సెమీఫైనల్ కు దూసుకు వెళ్లింది. మూడవ స్థానంలో నిలిచి విజయ కేతనం ఎగరవేసింది..సెమీఫైనల్ లో వెనుతిరిగి మూడవ స్థానం కోసం జరిగిన పోటీలలో కడప జిల్లా ఓడించి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా ముందుకు నడిపించిన కోచ్ లు వినోద్, రమేష్ మరియు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డప్ప తీవ్ర కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చూపిన ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర విజేతలుగా నిలుస్తామని తెలిపారు.

# జిందాల్ అవకతవకలపై విచారణ ఎందుకు చేయరు?

### సిపిఎం నాయకుడు చల్లా జగన్



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** జిందాల్ నిర్వాసితులు ఆందోళన నేపథ్యంలో ప్రతిరోజు జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు నిర్వాసితలను భయపడుతున్నారే తప్ప జిందాలు యాజమాన్యం జరుపుతున్న పై అవకతవకలపై విచారణ ఎందుకు జరపడం లేదని సిపిఎం నాయకుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు ఆదివారం జిందాల్ బాధితులతో బొడ్డవర హైవే రోడ్డు పక్కన సిపిఎం నాయకుడు చల్లా జగన్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నిర్వాసితులు ఆందోళన నిర్వహిస్తున్న కొంతమంది వద్దకు జందాల యాజమాన్య ప్రతినిధులు మీకు భూమికి డబ్బులు ఇస్తాం, ఇల్లుకు డబ్బులు ఇస్తాం షేర్లకు డబ్బులు ఇస్తామని చెప్పి కొంతమందిని పట్టుకొని తీసుకొని వెళ్లి ఒప్పందంలో భాగంగా ఇల్లు కట్టకుండా వదిలేసిన బాధితులను గుర్తించి 1,50,000 ఇవ్వవలసిన దగ్గర ఎనిమిది లక్షల పాతిక వేలు ఇచ్చి, మరలా జిందాల్ ప్రతినిధులు వాళ్ళ ఇంటికెళ్లి లబ్జిదారుల నుంచి తిరిగి నాలో లక్షలు గోనులో వేసుకొని పట్టుకెళుతున్నారు , ఇలా ఈ మధ్యకాలంలో నాలుగు ఇల్లు నుంచి 16 లక్షలు వసూలు చేశారు, పేరు మీద బ్యాంకులో జమ చేసి తిరిగి ఒకొక్కర దగ్గర లక్షకి పది నుంచి 15000 వసూలు చేస్తున్నారు, భూమి కోసం ఇచ్చిన డబ్బుల్లో 10 శాతం , ఉద్యోగం వద్దన్నచోట మూడు లక్షల వసూలు చేసి అందులో 1,50,000 తిరిగి తీసుకునే దందా నడుపుతున్న ఇప్పటివరకు ఎటువంటి విచారణ చేపట్టకపోవడం అన్యాయం అన్నారు చదువురాని అమాయక గిరిజన దళిత కుటుంబాలను నట్టేట ముంచుతున్న జెండాల ప్రతినిధులు ఏర్పాటు చేస్తున్న వారిపై ఎటువంటి చర్య లేదన్నారు గిరిజనుల ముంచేసి ఇండస్ట్రియల్ రియల్ ఎస్టేట్ పేరుతో కోట్ల సంపాదనే ధ్యేయంగా జిందాల్ నడుపుతున్న దందాను అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు అమాయక గిరిజన వద్ద నుంచి కొట్టేస్తున్న భూమిని చట్టపరం చట్ట ప్రకారం వారి భూమి వారికి అప్పగించాలంటే డిమాండ్ చేశారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను వినియోగించుకోండి:

### కలెక్టర్ మురళి



**బాపట్ల జూలై 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం (జూలై 14) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో జరగనుంది.పౌరులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే మీకోసం డాట్ ఏపీ డాట్ ప్రభుత్వ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. తమ అర్జీల స్థితిని తెలుసుకోవడానికి 1100 నంబరుకు నేరుగా ఫోన్ చేయవచ్చని సూచించారు.

## ఘనంగా భద్రాద్రి సాంస్కృతిక వారధి పాహిరామ ప్రభో కార్యక్రమం

### భరతనాట్యంతో అలరించిన సనపల స్నేహాంజలి





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో వెలసిఉన్న భద్రాచలం రామాలయంలో నిర్వహించిన “భద్రాది సాంస్కృతిక వారధి పాహిరామ ప్రభో” కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం, లత్సయ్యపేట గ్రామానికీ చెందిన సనపల స్నేహంజలి భద్రాచలం రామాలయంలో భరతనాట్యంతో అలరించింది.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం తన నాట్య ప్రదర్శన తో అందరినీ ఆకట్టుకుంది. ఆలయ ధర్మకర్తలు, యాజమాన్యం మెమెంటో, ప్రశంసపత్రం, శాలువతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్లు, కార్యదర్శులు , భక్తులు పాల్గొన్నారు.

## అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ లు పంపిణీ

### రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ ,రామచంద్ర నాయుడు



**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం జిల్లబుడుకల గ్రామం నందు అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మరియు సబ్సిడీపై కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది కార్యక్రమంలో మన రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ అలియాస్ సుశీలమ్మ గారు, రామచంద్ర నాయుడు గారు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడమైనది. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామంలోని మహిళలు వినియోగించుకొని వారి యొక్క ఆదాయ మార్గాలని పెంచుకునేందుకు ఒక మంచి అవకాశం అని బుజ్జమ్మ గారు మహిళలకు సూచించడమైనది. 30 రోజుల ఉచిత కుట్టు శిక్షణతోపాటు వారికి 50 శాతం సబ్సిడీపై 100 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు, ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు ,మరియు పి. కోటకొండ రంగడు, గిడ్డయ్య, అక్షిత ఫౌండేషన్ ప్రతినిధులు మహేష్, స్వామి,మరియు ప్రజలు మరియు నాయకులు పాల్గొనడమైనది.

## స్థలం అమ్మకపోతే చంపేస్తా అంటూ దాడి



**గుంతకల్లు జూలై 13 (ప్రజా జ్యోతి) :** స్థలం అమ్మకపోతే చంపేస్తామంటూ స్థానిక శివారులో నివసిస్తున్న రమణారెడ్డి కుటుంబ సభ్యులపై దాడి చేసిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు పోలీస్ స్టేషన్లో తెలిపిన వివరాల మేరకు గత 30 సంవత్సరాల క్రితం అమ్మిన 7 సెంట్లు స్థలంపై హత్యాయత్నం వరకు జరిగింది.వివరాల్లోకి వెళితే గత 30 సంవత్సరాల క్రితం రమణారెడ్డి అనే వ్యక్తి ఉన్న 3.50 ఎకరాలలో రామాంజనేయులకు 7 సెంట్లు విక్రయించమని తెలిపారు. అతని కుమారుడైన విజయ నాయుడు నాకు ఇంకా ఎక్కువ ఇవ్వాలంటూ ముసలి వాళ్ళ పైన అతని కొడుకు రమేష్ పైన స్నేహితులతో కలిసి దాడి చేసి చంపియత్నం చేశారని బాధితులు కన్నీరు పర్యంతమయ్యారు. విజయ నాయుడు ప్రవేట్ సర్వేర్ ని పిల్చుకొని అతనికి ఇష్టం వచ్చినట్లు కొలతలు ఏపించుకొని రమణారెడ్డి భూమిని ఆక్రమించే ప్రయత్నం చేశారు. అడ్డుకున్న వారిపై దాడికి పాల్పడడంతో బాధితులు కసాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కు శనివారం ఫిర్యాదు చేశారు. ఎస్సై వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విజయ్ నాయుడు అతని స్నేహితుల తో కలిసి ముసలి వాళ్ళని చూడకుండా దాడికి పాల్పడ్డా రు. బాధితులు గాయలతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకోగా డాక్టర్లు ఎమ్మెల్సీ కేసు నమోదు చేసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ కి వివరాలు పంపించారు.ఈ మేరకు కసాపురం ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించిన పలువురు నేతలు









**పి. ఏ .సి.ఎస్ చైర్మెన్ గా వండాన మురళీ**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పార్టీ అధిష్టానం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామానికి చెందిన వండాన మురళీ వ్యవసాయ పరపతి సంఘం చైర్మెన్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం నాడు పొందూరు మండల కేంద్రం లో స్థానిక పి. ఏ.సి.ఎస్ కార్యాలయంలో వండాన మురళీ నూతన పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ గా భాద్యతలు చేపట్టారు. ఈయనతో పాటు నియమితులైన కింజరాపు వెంకట రమణ ,దుంపల సత్యం డైరెక్టర్లు గా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అజెండా అనుసరించి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు టిడిపి ప్రజా ప్రతినిధులు , పి. ఏ.సి.ఎస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార సభలో వండాన మురళీ మాట్లాడుతూ రైతుల ఆర్థిక అవసరాలకు కొరకు వ్యవసాయ పరపతి సంఘం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు రుణాలు మంజూరు ,వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు ,ఎరువులు సరఫరా తో పాటు పంట ఉత్పత్తులను మార్కెట్ చేయడంలో అన్ని విధాల తన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. రైతులు వ్యవసాయ పరపతి సంఘం అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు..ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ తనపై నమ్మకంతో పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీ రంగ నాయకులు , పి. ఏ .సి.ఎస్ మాజీ డైరెక్టర్ కూన వెంకట సత్యనారాయణ, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపి నాయుడు చింతాడ వాసుదేవ రావు , పప్పల అప్పల నాయుడు , బుడుమూరు పోలి నాయుడు , పి. ఏ.సి.ఎస్ సిబ్బంది ,మురళీ కుటుంబ సభ్యులు ,బంధు మిత్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చి ఎన్నికల్లో ఇగ్నైట్ ప్యానెల్ ఘనవిజయం.



**బద్వేల్ జూలై 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలోని సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ నందు శనివారం జరిగిన పాస్ట్రేట్ కమిటీ ఎన్నికలలో ఇగ్నైట్ ప్యానెల్ ఘన విజయాన్ని సాధించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికలలో జనరల్ విభాగం నుండి ఇమ్మరాజు విలియం బెనహర్, నాగ దాసరి చెన్నరాయుడు , పెద్దీటి రవి సుధాకర్ బాబు, అల్లూరి సుధాకర్, స్త్రీల విభాగం నుండి అంగా మేరి జయశీల, యూత్ విభాగం నుండి తంబకూరి రాజా లారెన్స్ గెలుపొందారు. ఈ ఎన్నికలలో ఒకే ప్యానల్ నుండి 6 మంది ఎన్నిక కావడం విశేషం. 320 ఓటర్లు ఉన్న ఈ ఎన్నికలలో 312 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ ఎన్నికలలో ఇప్పటివరకు పాలకమండలిలో కొనసాగిన గొడ్డీటి ఎడ్వర్డ్, మూరతోటి సునీల్ కుమార్, కె.ప్రేమ్ స్వరాజ్, ఎస్.దేవానందం, ఎన్.జ్యోతి, మహిళా విభాగం నుండి పోటీ చేసిన జి.ఆర్.జానకమ్మ లు ఓటమి పాలయ్యారు. ఇటీవలే జరిగిన స్త్రీల మైత్రి ఎన్నికలలో సైతం ప్రస్తుతం గెలుపొందిన ప్యానల్ కు చెందిన వీరదాసరి వసుంధర పాల్ గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారపక్షంలో కొనసాగిన పాస్ట్రేట్ కమిటీ వారు ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే ఆలోచనతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, 25 కు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించారని, అయినప్పటికీ వీటన్నిటిని అధిగమించి సంఘ సభ్యులు ఓట్ల ద్వారా తమ ప్యానల్ ను ఆదరించారన్నారు. తమ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే మూడేళ్ల కాలంలో సంఘ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. ఎన్నికల అధికారి గా బద్వేలు సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ డీనరీ చైర్మన్ రెవ.వేల్పుల ప్రసాద్ బాబు వ్యవహరించగా, పరిశీలకులుగా దక్షిణ ఇండియా సంఘం నంద్యాల అధ్యక్ష ఖండ వైస్ ప్రెసిడెంట్ రెవ.పి.ఎ.వరప్రసాద్, ఎన్నికల అధికారులుగా సి.హెచ్.రవికుమార్, పి.అనిల్ పాల్ చక్రవర్తి, ప్రెస్బిటర్ రెవ.జి.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బద్వేల్ పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అవార్డు గ్రహీతలకు ఆత్మీయ అభినందన సన్మాన సభ



**బద్వేల్ జూలై 13 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం బద్వేలు పట్టణం లోగల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సమావేశ మందిరము నందు ప్రజాసంఘాల ఆధ్వర్యాన అంతర్జాతీయ గుర్తింపు పొందిన "మనం ఫౌండేషన్ "వారి ద్వార డాక్టరేట్ అవార్డులు అందుకున్న బద్వేలు గురుమూర్తి,కొండపల్లి చిన్న సుబ్బారావు మరియు జాతీయ సేవారత్న అవార్డులు అందుకున్న యస్.యన్ సుబ్బరాయుడు, యు.వెంకటరమణ యాదవ్ వారి సతీమణులకు గౌరవ ముఖ్య అతిథులు మనం ఫౌండేషన్ ఛైర్మెన్ డా. చక్రవర్తి,శ్రీరామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ పేర్నపాటి శ్రీరామరాజు మరియు జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ బి.వెంకటరాజు, మరాఠా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బి.యం.కె సాగర్ ప్రజాసంఘాల నాయకులు దుశ్శాలువా పూలమాలలతో మరియు "అరవిన్ ఫౌండేషన్"వారి "రతన్ టాటా" మెమోరియల్ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ 10 సంత్సరాలుగా సామాజిక సేవలు చేస్తున్న వారిని అవార్డుల ద్వార ప్రోత్సహిస్తూ మంచి సమాజ స్థాపనకు కృషిచేస్తున్నామని అందులో భాగంగా జూలై 11,శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన "మనం ఫౌండేషన్"9 వ వార్షికోత్సవ సందర్భంగా బద్వేలు గురుమూర్తి,కొండపల్లి చిన్న సుబ్బారావు లకు వారి సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డులు మరియు యస్.యన్ సుబ్బరాయుడు,యు.వెంకటరమణ యాదవ్ లకు జాతీయ సేవారత్న అవార్డులు ఇవ్వడమైనదని అన్నారు. శ్రీరామరాజు మాట్లాడుతూ సామాజిక సేవలకు గుర్తింపుగా అవార్డు గ్రహీతలకు బద్వేలు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఘనంగా సన్మానించడం అభినందనీయమన్నారు .బి.వి రాజు మాట్లాడుతూ 40 సంవత్సరాలు గా తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేస్తున్న గురుతుల్యులు డాక్టర్ అవార్డు గ్రహీత గురుమూర్తి గారికి డా.కొండపల్లి చిన్న సుబ్బారావు ,సేవారత్న అవార్డు గ్రహీతలు యస్.యన్ సుబ్బరాయుడు, యు.వి రమణ యాదవ్ లు అభినందనీయులని వారిని ఆదర్శంగా తీసుకొని అందరూ జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తెలుగు పండితులు పుల్లంరాజు, ఆవాజ్ కమిటి పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్వర్ భాష, ఆర్య వైశ్య సంఘం నాయకులు,దళిత సంఘ నాయకులు,ఒ.యస్.వి ప్రసాద్,బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి కోశాధికారి పి.శ్రీనివాసులు రెడ్డి,జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కత్తి విజయ్ కుమార్,జిల్లా సెక్రటరీ జి.జనార్దన్,ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, బి.సి సంఘం నాయకులు జె.శింగరయ్య, రాజశేఖర్ యాదవ్,విద్యుత్ ఉద్యోగులు, ఆర్.టి.సి ఉద్యోగులు, టెలికాం ఉద్యోగులు తదితరులు పెద్దఎత్తున హాజరైనారు.

# బోయ వాల్మీకులను మోసం చేస్తూన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**బోయ వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణకై ,బోయ వాల్మీకి సమితి ఆధ్వర్యంలో నిరసన గళం**

**ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు** బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని బోయ వాల్మీకి సమితి ఆధ్వర్యంలో ఎమ్మినూరు పట్టణంలోని వాల్మీకి స్థల కమ్యూనిటీ హాల్ నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బోయ వాల్మీకి సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అంజి, శేఖర్ నాయుడు వాల్మీకి వనభోజనా సమితి నాయకులు ,వి జి ఆర్ కొండయ్య , యాపిలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం అవుతూ బోయ వాల్మీకులకు ఎటువంటి జీవన ఆధారం లేకుండా సామాజిక ఆర్థికంగా వెనుకబడిన బోయలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని అనేక సార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న రిజర్వేషన్ కల్పించకుండా వాల్మీకులను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారని రాష్ట్రంలో ఉన్న బోయలను మభ్యపెట్టి తమ సొంత స్వలాభం కోసం కేవలం ఎన్నికల ముందు మాత్రమే తమ రాజ్యాధికారం కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, బోయ వాల్మీకులకు అండగా ఉంటామని మాయమాటలు చెప్పి మీకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తామని ఓట్లు దండుకుని అధికారం వచ్చిన తర్వాత బోయల వైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి ఉందని, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారం వచ్చిన వెంటనే బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేరుస్తామని పాదయాత్రలో చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి అధికారం వచ్చి సంవత్సరం దాటినా కూడా బోయ వాల్మీకులను పట్టించుకోకుండా కాలయాపన చేయడం కూటమి ప్రభుత్వం చేతకాని తనమని మరియు 2019 ఎన్నికల ముందు ప్రధాని మోడీ కర్నూల్ ఎస్ టి బి సి కాలేజీ గ్రౌండ్ నందు నిర్వహించిన సభలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామీ ప్రకటన లకు మాత్రమే పరిమితం అయ్యాయని కావున ఇటువంటి మోసపూరిత ప్రభుత్వాలను భవిష్యత్తులో గద్దె దింపి ,బోయ వాల్మీకులకు రావాల్సిన హక్కు, ఎస్టీ రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు బిఎల్ నారాయణ బివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెట్టప ,జిల్లా నాయకులు శివరాజు, మహేంద్ర నాయుడు, వివి నాయుడు, నాగరాజు, విష్ణు, వెంకటేష్ ,ఈరన్న తదితరులు పాల్గొన్నారు




## నేడు యధావిధిగా పిజిఆర్ఎస్

**పిజిఆర్ఎస్ పరిష్కార స్థాయి కోసం "1100"**

**9552300009 వాట్సాప్**

**గవర్నెన్స్ నెంబర్ పౌర సేవలు**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**తాళ్లపూడి/రాజమండ్రి, జూలై 13, ప్రజాజ్యోతి న్యూస్** ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూలై 14 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం ఇంటి వద్దనే' '1100"మీ-కోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియునమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితీ తెలుసుకో వచ్చుననిఆమెతెలిపారు.జూలై 14నవ తేది ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను అధికారులు జిల్లా , డివిజన్, మునిసిపల్ ,మండల ,సచివాలయ స్థాయిలో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారుప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ద్వారానమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చుఅనితెలిపారు .వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా ప్రజలకి 500 లకు పైగా పౌర సేవలు పొందవచ్చు అన్నారు. అందుకోసం ప్రజలు వారి సెల్ ఫోన్లు లో ఈ నంబర్ సేవ్ చేసుకోవాలని కోరారు

## గుమ్మ కోట గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకునియోజకవర్గం ఇంచార్జ్ దోన్నుదొర.

**పార్టీ పరిశీలకులు కరణం శివరామ కృష్ణ రాజులు ఇంటింటి ప్రచారం.**



**అనంతగిరి మండలం జూలై 13. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్** సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ పరిధి. గుమ్మకోట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారంనాడు అనంతగిరి మండలంతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. పార్టీ ప్రధాన కార్యదర్శి భీమరాజుల ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ దొర. పార్టీ పరిశీలకులు కరణంశివరామకృష్ణంరాజుహాజరై స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమంలో భాగంగాఇంటింటా ప్రచారంచేపట్టి ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీ.సీరోడ్లు డ్రైనేజీలు సంబంధించిన సమస్యలు ఉన్నాయని గ్రామ ప్రజలు ఇన్చార్జికి వివరించారు. దొర మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు సపరి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చక్కటి వేదికని.ప్రజా ప్రతినిధులు నేరుగా గ్రామాలకు వచ్చి ఇంటింటికితిరుగుతూ సమస్యలను తెలుసుకోవడం సమస్యలను పరిష్కరించడం.గ్రామాల్లో ఉన్న సమస్యలను తీర్చడంవంటి కార్యక్రమాలే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ప్రయోజనం కలిగిందన్నారు అదేవిధంగా పీ.ఎం శ్రీ విద్యాలయాలు.కస్తూరిబాయ్ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు కూడా తల్లికి వందనం డబ్బులు పడ్డాయని దొర గుర్తు చేశారు. ఆగస్టు నెల నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కలుగుతుందని రాష్ట్ర అభివృద్ధినీ దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అదే బాటలో మండల నాయకులు.కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. అధ్యక్షుడుసుబ్బారావు. ప్రధాన కార్యదర్శిభీమరాజు. కొత్తూరు సర్పంచ్ సీతయ్య. భూత్ ఇంచార్జ్ సారా చందు. మండల కమిటీ కోఆర్డినేటర్ జన్ని చిట్టిబాబు. మండల క్లస్టర్ ఇన్చార్జి పాంగి సందీప్. గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు. భూత్ ఇన్చార్జి వంతల గోవర్ధన్. దూర శ్రీనివాసరావు. పాంగిపియో. నియోజకవర్గం కోఆర్డినేటర్ పెట్టేలుబాలు. కిలో సిద్దు.వంతల వెంకటరావు.గమ్మెల సన్యాసమ్మ. జమలమ్మ. కొర్రరాము.గెమ్మెల కన్నయ్య. భీంపోలుసర్పంచ్ బీమలమ్మ. గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లి సింహాచలం. గుమ్మ కోటబూత్ ఇంచార్జ్ సుర్రా వెంకటేష్.తదితరు నాయకులు పాల్గొన్నారు

## అర్హులైన దివ్యాంగులను గుర్తించి పింఛన్ అందజేయాలి

**దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్**



**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 13** అన్నమయ్య జిల్లా పరిధిలో అర్హులైన దివ్యాంగులను అధికారులు గుర్తించి పింఛన్ అందజేయాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం అయన పీలేరు నియోజకవర్గంలో కేవీపల్లి మండలం వడ్లకుంట గ్రామం చిప్పాలవాండ్లపల్లి కు చెందిన ఒక చెయ్యి లేని దివ్యాంగుడు ఆర్ రెడ్డెప్ప రాయచోటికి వచ్చిన సందర్భంగా బస్టాండ్ లో వంగిమళ్ళ రంగారెడ్డి దివ్యాంగుడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులానికి చెందిన రెడ్డప్పకు మోచేతి వరకు చేయలేదన్నారు.అయితే ఇటువంటి అర్హత కలిగిన దివ్యాంగుడికీ పింఛన్ రాలేదని, ప్రభుత్వం కానీ ,అధికారులు కానీ ఇతనికి పింఛను యువకు పోవడం దారుణమన్నారు .దివ్యాంగుడైన రెడ్డప్ప పరిస్థితిని విచారించి కూటమి ప్రభుత్వం ఇతనికి పింఛను ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం పింఛను ఇవ్వకపోవడంతో ఏ పనులు చేయలేని రెడ్డెప్ప బిచ్చాటన చేసే తప్ప కడుపు నింపుకోలేని పరిస్థితి ఉందని చెప్పారు.ఇటువంటి ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వం వెంటనే ఇతనికి వికలత్వం సర్టిఫికెట్ ఇచ్చి ఆదుకుంటే బాగుంటుందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఇచ్చిన దానికంటే రెట్టింపు పింఛన్ దివ్యాంగులకు ఇస్తున్నారన్నారు. కానీ కొన్నిచోట్ల రెడ్డప్ప లాంటి నిజమైన దివ్యాంగులకు పింఛన్లు అందడం లేదని అటువంటి వారిని అధికారులు గుర్తించి 6000 పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

# ధర్మవరం గ్రామంలో మెగా వైద్య శిబిరం ఘనంగా






**కాకినాడ జులై 13 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో శ్రీమ్ అపర్ణా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, వైఎస్సార్సీపీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతంపేట ముదునూరి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 400 మందికి పైగా వున్న ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయిగారు, ఎంపీటీసీ నానిపల్లి చంటి, వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు, వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి, రాయుడు దొరబాబు, కోలా తాతబాబు, మాజీ వైస్ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు బొల్లు రాజుబాబు, మచ్చర్ల దాసు, వార్డు సభ్యులు యాళ్ల లక్ష్మీకాంతం ఏసు, మచ్చర్ల రాజు, పోకనాటి వెంకటేశ్వరరావు, తూపాటి బాబ్జి, గుమ్మిడి రామకృష్ణ, బొమ్మిడి వెంకటరమణ, కోన బాబ్జి, దెందుకూరి సత్తిబాబు రాజు, ఆవాల అప్పన్న, పోకనాటి శేషయ్య, కుప్పిన శ్రీను (3వ వార్డు), గదుల శివ (14వ వార్డు), గోనగాణి రామ్మూర్తి, నల్ల వెంకటేష్, జువ్వల ముసలయ్య, కుప్పిన నరసింహమూర్తి, మత్రి సుబ్బారావు, కోలా సూరిబాబు, గుత్తుల వీరరాఘవ, బత్తిన సామ్యూల్ తదితర గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# కూటమితోనే సంక్షేమం అభివృద్ధి..

కూటమి ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు.
ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.





**ప్రజా జ్యోతి తుగ్గలి** కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కే యి శ్యామ్ కుమార్ అన్నారు. శనివారం పత్తికొండ ఎమ్మెల్యే కే.యి శ్యామ్ కుమార్ మేరకు మరియు టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆదేశాలు మేరకు తుగ్గలి మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించి, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని మొబైల్ యాప్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు .తల్లికి వందనం, దీపం పథకం,అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ, ఎన్టీఆర్ పెన్షన్లు పెంపు కీలక కార్యక్రమాలను విజయవంతంగా చేసిందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, మహిళలకు రూ.1500,నిరుద్యోగ భృతి అందిస్తామని వారు పేర్కొన్నారు .మాజీ సర్పంచ్ వెంకటస్వామి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, టీడీపీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ బత్తి వెంకటరాముడు,మాజీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి,తిమ్మయ్య చౌదరి,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మాజీ సర్పంచ్ పక్కిరప్ప,మాజీ సర్పంచ్ బర్మా వీరేష్,సర్పంచ్ ఓబులేసు,అప్పా వేణుగోపాల్ రాయల్,మాజీ ఎంపీటీసీ వల్లే వంకటేష్,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్, పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి,శివరాముడు,రాము నాయక్,మిద్దె వెంకటేశ్వర్లు ,బాలన్న,మిద్దె రవి కుమార్,సంఘాల కృష్ణ, కోత్తురు చక్రపాణి,ప్రతాప్ యాదవ్,మా బాషా,సత్య ప్రకాష్,రాజేంద్ర గౌడ్,కోటేష్ గౌడ్,మీసాల శేఖర్,డీలర్ సుంకన్న,గుండుమయ్య, సుంకయ్య,టైలర్ కంబగిరి,నీలా మనోహర్, మై రాముడు, రామయ్య, వెంకటప్ప, గోవిందు, జయరాం నాయక్, అంజి, జయ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆశయ సాధనే లక్ష్యం

మేము ఎన్టీఆర్ వారసులం కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదు కార్యకర్తలే టిడిపికి పునాదులు
పార్టీ కోసమే పని చేస్తాం కార్యకర్త జోలికొస్తే పాతేస్తాం పాలకొండ్రాయుడు సంస్మరణ సభలోటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక
కార్యదర్శి,టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు, రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు





**అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ప్రజా జ్యోతి జూలై 13** బడుగు బలహీన వర్గాల పెన్నిధి , నిరుపేదల ఆశాజ్యోతి,పేదల పక్షపాతి రాయలసీమ రారాజు రాయచోటి ముద్దుబిడ్డ మాజీ ఎంపీ మరియు ఎమ్మెల్యే స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు గారి ఆశయ సాధన కోసం పనిచేస్తానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు, రాయచోటి టిడిపి సీనియర్ నాయకుడు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు.ఆదివారం మండల కేంద్రానికి సమీపంలోని భైరవ గుట్ట వద్ద సుండుపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు సుగవాసి పాలకొండ్రాయుడు గారి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుగవాసి ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ మేము ఎన్టీఆర్ వారసులం టిడిపి నాయకులు కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తాం అలాగని పార్టీకి మోసం చేస్తే పాతేస్తామన్నారు కష్టపడి పని చేసిన ఏ కార్యకర్త జోలికి వచ్చిన మీ తరఫున నేను ముందుండి పోరాడతానని ఆయన భరోసా ఇచ్చారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గంలో టిడిపి ఓటమికి కారణమైన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గార్ల ఆదేశానుసారం టిడిపి కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కొంతమంది కోవర్టులు రాజంపేటలో టిడిపిని ఓడించారని విమర్శించారు. టిడిపిలో ఉంటూ పదవులు అనుభవిస్తూ టిడిపిని మోసం చేసిన వారికి పుట్టగతులు ఉండవన్నారు. అలాంటి వారికి అధిష్టానం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. వర్గాల పేరిట టిడిపి కార్యకర్తలకు ద్రోహం చేస్తే బండకేసి కొడతామన్నారు. టిడిపి కార్యకర్తలపై చెయ్యి వేస్తే మీ తాతల దగ్గరికి పంపిస్తామన్నారు. రాయచోటిలో రాజంపేటలో కార్యకర్తలకు అండగా నిలబడతామన్నారు. రెండు నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తన తండ్రి ఏ ఆశయంతో పనిచేశారో అందరికీ తెలుసు కానీ ఆయన చివరి రోజుల్లో సుగవాసి కుటుంబానికి కొంతమంది తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 84 సంవత్సరాల వయసులో కూడా రాయచోటిలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపినీ గెలిపించారన్నారు. తన తండ్రి ఏ బాటలో నడిచారో అదే బాటలో నడుస్తానని పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వేలాదిమంది సంస్మరణ సభకు తరలిరావడం సంతోషదాయకం అన్నారు. మా తండ్రి మాకిచ్చిన వారసత్వం మీ అందరి అభిమానం అన్నారు మా తండ్రికి అండగా నిలిచిన సుండుపల్లి మండల ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు.

# ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు సమాజానికి మంచి చెయ్యటానికి వచ్చిన వారే.

పాత్రికేయులతో ఇష్టా గోష్టి సమావేశంలో
నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జూలై 13.** ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు సమాజంలో మంచి చేయడానికి వచ్చిన వారేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం నియోజకవర్గ స్థాయి పాత్రికేయులతో ఏర్పాటుచేసిన ఇష్టా గోష్టి సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పాత్రికేయులు సమాజాన్ని చదివిన వారని అటువంటి సీనియర్ పాత్రికేయుల సలహాలను అవసరమైనప్పుడు తాను పొందుతున్నానని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఎంతో నమ్మకంతో ఇచ్చిన జలవనరుల శాఖ ను ఒకపక్క సమర్ధవంతంగా నిర్వహిస్తూనే పాలకొల్లు లో ఎమ్మెల్యే గా తనను మూడోసారి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయడానికి శ్రమిస్తూ పాలకొల్లు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తేనే ప్రజలు మరల మరల గెలిపిస్తారని పాలకొల్లు ప్రజలు నిరూపించారని అన్నారు. తాను మంత్రిగా ఎంత బిజీగా ఉన్నా నియోజకవర్గం ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజల నుండి గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను నోడల్ టీమ్ ను ఏర్పాటు చేసుకుని ఆన్ లైన్ చేసి పరిశీలిస్తున్నామని వాటిని ఆయా శాఖలకు పంపి పరిష్కరిస్తున్నామని అన్నారు 2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచినా టిడిపి పార్టీ అధికారంలో లేకపోవడంతో అధికారంలో ఉన్న పార్టీ తను ఎన్నో ఇబ్బందులు గురిచేసిందని ప్రోటోకాల్ పాటించకుండా ఎంతో అవమాన పర్చిందన్నారు. తన పై 25 కేసులు పెట్టిందన్నారు. తాను మొక్కవోని ధైర్యంతో అటు అసెంబ్లీలో పోరాడినా ఇటు నియోజకవర్గంలో ప్రజా సమస్యల మీద పోరాడినా ప్రజల కోసమే చేశానని కరోనా చేసిన సేవలను ప్రజలు గుర్తించారని అందుకే తనకు మూడవసారి చక్కటి మెజార్టీ ఇచ్చి గెలిపించారని అన్నారు పాలకొల్లులో నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరూ చూస్తున్నారన్నారు. పాత్రికేయులు తనకు సహకరిస్తున్నారని ఇందుకు కృతజ్ఞతలు చెపుతున్నానని మంత్రి రామా నాయుడు పేర్కొన్నారు.

## త్రాగునీరు అందించాలి.

**పోడూరు, జులై 13,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** శుద్ధి చేసిన స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని సి పి ఎంపార్టీ మండలనాయ కులు పిల్లి ప్రసాద్ జిన్నూరు శాఖ కార్యదర్శి కొప్పర్తి నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరులో జిన్నూరు శాఖ సమావేశం గుబ్బల గాంగాజేలం అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశం లో ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడు తూ అనేక సంత్స రాలనుంచి మంచి త్రాగు నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నూరుకి మూడు కిలోమీటర్లు దూరం వెళ్లి త్రాగు నీరు సైకిల్ పైనా మోసుకొని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్దులు మంచి నీరు టిన్ను కి రూ 20 నుంచి 30 లు ఇచ్చి కొనుకుంటున్నారని తెలిపారు. వెంటనే శుద్ధి చేసిన మంచి నీరు ప్రజలకు అందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశం లోసీనియర్ నాయకులు తాళాబత్తుల గాంధీ,వెలదూటి నాగేశ్వరరావు, చివటపు ఆంజనేతులు, దాడి గవరమ్మ,తేతలవెంకటేశులు, మారిశెట్టి సన్యాసిరావు, సన్యాసిరావు,పెదకాపు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## కిర్లంపూడి సొసైటీ చైర్మన్‌గా కుర్ల చిన్నబాబు బాధ్యతల స్వీకరణ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా నియమితులైన కుర్ల చిన్నబాబు ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు కూడా పదవి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మరియు డైరెక్టర్లకు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం సీఈవో పంపన రమణ, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. రైతుల సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని చిన్నబాబు పేర్కొన్నారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాల సరఫరా మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, పార్టీ నాయకులు తూము కుమార్, గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, గండే కాశి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులు అతి త్వరలో మొదలు

**అత్యంత సాంకేతిక బృందంతో కలసి డ్యామ్ ను పరిశీలించిన**
**తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు**



**అన్నమయ్య జిల్లా రాజంపేట ప్రజా జ్యోతి జూలై 13** రాజంపేట ప్రజల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం అతి త్వరలోనే మొదలుపెట్టి పూర్తి పూర్తి చేయనున్నది అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. ఆదివారం నాడు రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మా ణం కోసం పరిసర ప్రాంతాలను ప్రాజెక్టు సాంకేతిక నిపుణులు పోలవరం సి ఈ రమేష్ ,రాజు జియాలజిస్ట్ విజయవాడ, విజయ భాస్కర్ సి ఈ,సత్యనారాయణ జాయింట్ సెక్రెటరీ కడప సీఈ గార్ల కమిటీ బృందంతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు గారు అన్నమయ్య ప్రాజెక్ట్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా,అన్నమయ్య ప్రాజెక్ట్ పునర్నిర్మాణం కోసం పరిసర ప్రాంతాలను ఆదివారం ప్రాజెక్టు సాంకేతిక నిపుణుల కమిటీ పర్యటించిందని,ప్రభుత్వం నియమించిన ఆరుగురితో కూడిన ఈ నిపుణుల కమిటీ బృందం అన్నమయ్య ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిపోయిన ప్రాంతంలో పర్యటించారని.ప్రాజెక్టు డిజైన్ నిర్మాణం,కార్యా చరణ సవాళ్ల ను అధ్యయనం చేయడం జరిగిందనీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి త్వరిత గతన నిర్మాణం చేపట్టి పూర్తిచేయునట్లు అయన వెల్లడించారు.

## రైలు లో నుంచి పడి వృద్ధుడికి తీవ్ర గాయాలు



**అన్నమయ్య జిల్లా కురబలకోట ప్రజాజ్యోతి జూలై 13** రైలులో నుంచి పడి వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డ ఘటన ఆదివారం ఉదయం కురబల కోటలో వెలుగు చూసింది. కదిరి రైల్వే హెచ్‌సీ బాష కథనం మేరకు బాగేపల్లికి చెందిన కదిరప్ప (65) రెండు రోజుల క్రితం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాడు. తిరిగి శనివారం రాత్రి స్వగ్రామానికి వచ్చేందుకు తిరుపతిలో బయలుదేరారు. గుంతకల్లుకి వెళ్లే రైలులో ములకలచెరువుకు టికెట్ తీసుకొని వస్తూ, దారిలోని కురబలకోట స్టేషన్ వద్ద పడి తీవ్రంగా గాయపడ్డాడు. కురబలకోట 108 వాహనంలో బాధితున్ని మదనపల్లె జిల్లా అస్పత్రికి తరలించారు. మరన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ

దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి
సంబేపల్లె మండలం ప్రకాష్ నగర్ కాలనీ గ్రామం నగరి లో నూతనంగా నిర్మించిన రామాలయంల ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యంలు



**అన్నమయ్య జిల్లా సంబేపల్లి ప్రజాజ్యోతి జూలై 13** జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.సంబేపల్లె మండలం ప్రకాష్ నగర్ కాలనీ గ్రామం నగరిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఆదివారం జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి సుబ్రమణ్యం, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సేత్ వెంకట్రామిరెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితర నాయకులు తో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన నేతలకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి, తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అపర శ్రీకృష్ణ దేవరాయలుగా అప్పటి సీఎం జగన్ పేరొందారన్నారు. రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే ఆ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయన్నారు.రాయచోటి లోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయ పశ్చిమ రాజగోపురం, మాడ వీధుల నిర్మాణాలు, సంబేపల్లె మండలంలోని శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం, శ్రీ గుహేశ్వరి పసుపతినాథ ఆలయం, శ్రీ దేవపట్లమ్మ తల్లి ఆలయం, శెట్టిపల్లె గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, చిన్నమండెం మండలంలోని మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,మల్లూరమ్మ ఆలయ నిర్మాణాలకు, నియోజక వర్గంలోనిపలు ఆలయాలకు పెద్ద ఎత్తున సి జి ఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడు చుండడం సంతోషంగా ఉందన్నారు. దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆలయాలు నాగరితకు ప్రతీకలు: సుగవాసి బాల సుబ్రమణ్యం ఆలయాలు నాగరితకు ప్రతీకలని సుగవాసి బాల సుబ్రమణ్యం అన్నారు. ప్రజలందరిలో భక్తిభావం పెంపొందాలన్నారు. శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన నగరి వాసులు ప్రకాష్ నగర్ కాలనీ గ్రామంలోని నగరిలో రామాలయం నిర్మాణానికి రూ 10 లక్షల నిధులను మంజూరు చేయించడంలో మీ కృషి అభినందనీయమంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ లు అంచల రామచంద్ర, అమర నాద రెడ్డి, ఎంపిటిసి లు కాకులపల్లె రమణా రెడ్డి,శ్రీధర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డిపల్లె మల్లికార్జున రెడ్డి, వడ్డీ వెంకట సుబ్బారెడ్డి, ఖగేంద్ర రాజు, మెడికల్ స్టోర్అన్నారెడ్డి, స్కూల్ విజయ్ కుమార్ రెడ్డి,కందూరు ఉమా మహేశ్వర నాయుడు, రమేశ్ నాయుడు,జగన్నాధ నాయుడు, సుదాకర్ నాయుడు,తముకు సిద్దయ్య, నాగరాజు నాయుడు, చిన్నప్ప నాయుడు,రామ్మోహన్ నాయుడు, కదిరప్ప నాయుడు సంబేపల్లె, నగరి ప్రాంతాల యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు సిబిఎన్





**రామాపురం ప్రజా జ్యోతి జూలై 13** మంచి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని రాష్ట్ర రవాణా యువజన క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మండలంలోని చిట్లూరు పంచాయతీ చెరువు ముందర పల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ 2020 తో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ నగరాలలో ఒకటిగా నిలిపిన నేత ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో భారతదేశంలో విభజిత ఆంధ్ర ప్రదేశ్ ను మొదటి స్థానంలో నిలవడానికి అమరావతిని ప్రపంచ నగరాలలో మేటిగా ఉంచడానికి పనిచేస్తున్న నేత చంద్రబాబునాయుడు అన్నారు ఏడాది కాలంలోనే 85% హామీలను పూర్తి చేసి రాష్ట్రంలో పి ఫోర్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తు రాష్ట్ర లోని యువతకు ఉపాధి కల్పనకు పెట్టుబడును ఆహ్వానిస్తూ కేంద్ర సహాయంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ విరామం ఎరుగని75 ఏండ్ల వయసులో నవ యువకునిల రాష్ట్రం కోసం ప్రజల కోసం తపిస్తున్న నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు గత పాలకుల నిర్వాకం వల్ల గాడిదపిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ముందుకు నడిపిస్తున్న పాలనా దక్షుడు అన్నారు అనంతరం గ్రామంలోని గాలివీటి రాజారెడ్డి కుమారులు ఏర్పాటు చేసిన విందుకు ఆయన హాజరయ్యారు సందర్భంగా రాజారెడ్డికుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి ఆయన వెంట గాజులు ఖాదర్ బాషా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి గాలివీటి సుదర్శన్ రెడ్డి ఎంఎల్ వెంకటరామిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి దేవాదర్శన్ రెడ్డి లక్ష్మి రెడ్డి రామకృష్ణ గౌడ్ మహబూబ్ బాషా రామాం బసిరెడ్డి మునీర్ బాషా అన్నయ్య సి బాబు జాఫర్ వలి ఆజామ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు


# బీసీ మహిళపై దాడి చేయడం నీచమైన చర్య

ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారు బాబు గారు మీ తప్పులు ఎత్తి చెబుతున్నారని బీసీ మహిళపై దాడుల బాబు షూరిటీ రాష్ట్ర ప్రజలు.. మోసం గ్యారంటీ
వైఎస్ఆర్పిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 13** మీరిచ్చిన తప్పుడు వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళపై దాడులు చేస్తున్న కూటమి ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి ఎన్నో మోసపూరిత హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిపోయిన ఇంకా ఒక హామీ కూడా నెరవేర్చలేదు.. వైఎస్సార్సీపీ బీసీ నాయకులు రవీంద్ర యాదవ్ సంజీవయ్య.లతో కలిసి వైఎస్ఆర్పిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. మీడియాతో మాట్లాడుతూ. జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళలపై తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు దాడి చేయడం చాలా నీచమైన చర్య చంద్రబాబు గారు ఆరోజు మీరు ఇచ్చిన హామీలు ఈరోజు నెరవేర్చలేదని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని జనాలలోకి వివరించడానికి వెళుతున్న బీసీ మహిళపై దాడి చేయడం అమానుషం బీసీల ఓట్లతో గద్దెనెక్కి ఈరోజు బీసీలనే అణగదొక్కాలని చూస్తున్న కూటమి మీరు ఆరోజు ఇచ్చిన హామీలు.వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తానని చెప్పి చివరికి వాలంటరీ వ్యవస్థని ఎత్తేసి మోసం చేశారు.. ప్రజలకు ఇంటి వద్దకే రేషం అందిస్తున్న రేషన్ వాహనాలు తీసేసి ప్రజలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేసి రేషన్ డ్రైవర్లను వారి కడుపు కొట్టారు.. నెలకు ప్రతి మహిళకు 1500 వందల రూపాయలు ఇస్తానని చెప్పారు ఇప్పుడు 14 నెలలు గడుస్తున్న మహిళలకు రావాల్సిన అప్పు 14 నెలలకు 21000 వేల రూపాయలు.. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు చొప్పున ఇవ్వాల్సిన అప్పు 46 వేల రూపాయలు.. రైతు భరోసా 20వేల రూపాయలు ఇంకా ఇవ్వలేదు ఏరువాక సీజన్ కూడా వెళ్ళిపోతున్నది.. బీసీలకు 50 ఏళ్లకే పెంచి ఆన్నావు ఆ విధంగా బీసీలకు ఇవ్వాల్సిన అప్పు నెలకు నాలుగు వేలు చొప్పున 14 నెలలకు 56 వేల రూపాయలు.. మత్స్యకారులకు పదివేల రూపాయల కాదు 20వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. . చేనేత కార్మికులకు ఏడాది 24 వేల రూపాయలు ఇవ్వలేదు. టైలర్లకు ఏడాదికి పదివేల రూపాయలు ఇవ్వలేదు. నాయి బ్రాహ్మణులకు. రజకులకు. పదివేల రూపాయలు ఇవ్వలేదు.. వాహన మిత్ర పదివేల రూపాయలు ఇవ్వలేదు.. ఏడాదికి మూడు సిలిండర్లు చెప్పి లక్ష మందికి కూడా ఇవ్వలేదు అది కూడా ఒక్క సిలిండర్ ఇచ్చి రాష్ట్ర ప్రజలకు మోసం చేశారు బాబు గారు ప్రతి ఇంటికి మూడు సిలిండర్ చొప్పున 2500 రూపాయలు బాకీ.. నిరుద్యోగులకు మేఘ డీఎస్సీ పేరుతో మోసం. 20 లక్షలు ఉద్యోగాలు చెప్పి ఇంతవరకు ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ఐదారులక్షల ఉద్యోగాలు తీసేసి వారి కడుపు కొట్టారు బాబు గారు.. మహిళలకు ఉచిత బస్సు చెప్పి 14 నెలలవుతున్న ఇప్పటికీ మాయమాటలు చెబుతూనే ఉన్నారు బాబు గారు. అమ్మ ఒడి కార్యక్రమాన్ని తల్లికి వందనమని నామకరణం చేసి 88 లక్షల మంది విద్యార్థులకు అమ్మ ఒడి ఇవ్వవలసి ఉండగా కేవలం 54 లక్షల మందికి ఇచ్చి ఎంత మంది తల్లులకు పిల్లలకు నోరు కోట్టారు. తల్లికి వందనం కాదు తల్లికి పంగనామం. ఇవే కాకుండా ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి ఈరోజు గడపగడప తిరుగుతున్నారు కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలు కూటమి నాయకులను మా అప్పు ఎప్పుడు కడతావని నిలదీయాలి అప్పుడే చంద్రబాబు నాయుడు చెప్పిన పథకాలన్నీ అమలు పరుస్తారు లేదంటే ఇలాగే మోసం చేస్తూ కాలం గడుపుతారు జగన్మోహన్ రెడ్డి పోరాటాలకు తలవంచి మామిడి రైతులకు 250 కోట్లు అన్నాడు అ ఆ డబ్బులు ఇస్తాడో లేదో కూడా తెలియదు. అలాగే.ఫీజు రీయింబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థుల వారికి ఇవ్వవలసిన పెండింగ్ లో ఉన్న రూ.6400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని.. ఈ మోసపూరిత హామీలను ప్రతి వైయస్సార్ కార్యకర్త ఇంటింటికి వివరించనున్నారు ఈ కార్యక్రమంలో భాగంగానే ఒక బీసీ మహిళ జిల్లా పరిషత్ చైర్మన్ అయినటువంటి నాయకురాలిపై కూటమి నాయకులు దాడి చేస్తారా మీ తప్పుడు మాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి మీరు చెప్పిన తప్పుడు మాటలను జనాలకు తీసుకు వెళ్తున్నారని హక్కుసతో మా బీసీలపై దాడులు చేస్తారా మీరు ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారు చంద్రబాబు గారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు మీకు పుట్టగతులు లేకుండా చేసే కాలం దగ్గరకు వచ్చినది అందుకే మీరు ఎగిరెగిరి పడుతున్నారు ఇకనైనా మీ నీచపు సాంప్రదాయాలను మానుకోండిల అని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కూటమి నాయకులకు హెచ్చరించారు..

## ఆంధ్రప్రదేశ్ క్రీడ పాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వర్ ని విజయ నాయక్ ని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 13** తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దమండ మండలంలో బండ క్రింద తాండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ క్రీడ పాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వర్ ని విజయ నాయక్ ని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు మరియు బంధువులు ఆప్తులు, అలాగే పెద్దమండెం మండలం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ రమణ మరియు మండల పార్టీ నాయకులు పార్లమెంట్ నాయకులు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తలారి రాముడు కుటుంబానికి 64000/-ఆర్థిక సహాయం అందించిన బాల్యమిత్రులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలో ని మారెళ్ళ గ్రామం నివాసి తలారి రాముడు ఇటీవల 28/6/2025 న క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించడం జరిగింది తమ చిన్ననాటి మిత్రుడు తలారి రాముడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి చిన్న పిల్లలు ఉన్నారు, వారి కుటుంబానికి చిన్ననాటి మిత్రులు పత్తికొండ ప్రభుత్వ బాలుర పాఠశాల 1998-99 నందు పదవ తరగతి చదివిన మిత్రులు అందరూ కలిసి రాముడు కుటుంబానికి 64000/-ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మిత్రులు సిపిఐ తుగ్గలి మండలం నాయకుడు సుల్తాన్, జొన్నగిరి హాస్టల్ వార్డెన్ డి. రమేష్, కౌలుట్ల, రామంజి, సూర్య ప్రకాష్, పాల్గొని తమ చిన్ననాటి బాల్యమిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు చేరాలి.

మంత్రి మండిపల్లి...



**చిన్నమండెం ప్రజా జ్యోతి జూలై 13** ఆదివారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

## సుండుపల్లె: ఆటో బోల్తా.. ఇద్దరికీ తీవ్ర గాయాలు



**సుండుపల్లి ప్రజా జ్యోతి జూలై 13** ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. సుండు పల్లి మండల పరిధిలోని బోడెప్పగారిపల్లికి చెందిన మల్లయ్య నాయుడు, శిరీష ఆటోలో వారి స్వగ్రామం నుంచి సుండుపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యంలో వానరాచపల్లి బిడికి సమీపంలో ఆటో బోల్తా పడడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా 100% ఇళ్లకు తిరిగి పూర్తి చేసినందుకు నాగరాజు, సుధాకర్ లను సన్మానించిన మంత్రి మండిపల్లి



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 13** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా చెన్నముక్కపల్లి లో నాగరాజు, సుధాకర్ లు 100% ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి తెలిపినందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ... తన క్యాంప్ కార్యాలయంలో వారిద్దరిని పుష్పగుచ్ఛం ఇచ్చి దుశాలవాళ్ళతో ఘనంగా సత్కరించారు...

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com